www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 1 అక్టోబర్ 2023
5
చిత్తూరు

ముమ్మాటికీ హత్యే..

- భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం జరగాలి
- నిర్బంధాన్ని ఛేధించి కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భవ్యశ్రీని హత్య చేశారు... ప్రభుత్వం, పోలీసులు నింధితుల్ని కాపాడేప్రయత్నం చేస్తోంది. సమగ్రవిచారణ జరిపి భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ సంఘాల నేతలు పోలీసుల నిర్బంధాన్ని ఛేధించి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేశారు. అడుగడుగునా పోలీసులు కనిపించిన వారినల్లా వాహనాల్లోకి ఎక్కించి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుంటే నిర్భాందాలను ఎదుర్కొని ఒక్కసారిగా కలెక్టరేట్ ముందుకు వందల సంఖ్యలో వామపక్షాలు, బీసి సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, జనసేన, వడ్డెర సంఘం, బిసివై పార్టీ నాయకులను నిలువరించలేకపోయారు.

భవ్యశ్రీ కేసులో సమగ్రవిచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ బీసి సంఘాలు కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వడంతో శనివారం ఉదయం నుండీ కలెక్టరేట్ వద్ద పోలీసులు సందడి కనిపించింది. డిఎస్‌పి, సిఐలతో పాటు పోలీస్ సిబ్బంది పెద్దసంఖ్యలో కలెక్టరేట్‌లోకి ఎవ్వర్నీ అనుమతించలేదు. సంఘాల నేతలు, సభ్యులు ఇలా పోలీసులకు తోచిన వారినల్లా బలవంతంగా వాహనాల్లోక్కించి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సరిగ్గా 11.30 గంటల సమయంలో ఒక్కసారిగా బెంగుళూరు రోడ్డు, చిత్తూరు రోడ్డు వైపుగా బిసి సంఘం, బిసివై నాయకులు భవ్యశ్రీకి న్యాయం చేయాలంటూ నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ ముందుకు చేరుకున్నారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు బైటాయించి ప్రభుత్వం, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ బయటకు వచ్చి సమాదానం చెప్పాలంటూ పట్టుబట్టారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డిఆర్ఒ రాజశేఖర్ ఆందోళనకార్ల వద్దకు వచ్చి భవ్యశ్రీ విషయంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్ళు లేవని ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చిన తరువాత నిజానిజాలు తెలిసే అవకాశముందన్నారు. ప్రభుత్వం భవ్యశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుదని తెలిపారు. ఆందోళనలో పాల్గొనకుండా విడిగా డిఆర్ఒను కలసిన వడ్డెర సంఘం ఛైర్‌పర్సన్ రేవతి, డైరెక్టర్ పద్మప్రియ వడ్డెర సంఘం నాయకులు భవ్యశ్రీ కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని డిఆర్ఒను కోరారు.

భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలంటూ కలెక్టరేట్‌ను ముట్టడిలో బిసి, ప్రజాసంఘాలు

వడ్డెర సంఘం ఛైర్‌పర్సన్ అడ్డగింత

భవ్యశ్రీ హత్యఘటన జరిగి 15రోజులు అవుతున్నా పట్టించుకొని ఛైర్‌పర్సన్ రేవతి, బీసి సంఘాలు పిలుపునిచ్చిన తరువాత కలెక్టరేట్ రావడం పట్ల అభ్యతరం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ నుంచి బయటకు వస్తున్న వడ్డెర సంఘం ఛైర్‌పర్సన్ రేవతిని అడ్డకున్నారు. బిసి కులానికి చెందిన బాలికపై ఇంతటి దారుణం జరిగితే పట్టించుకొవడం లేదంటూ నినాదాలు చేశారు. పోలీసుల తోపులాటల మధ్య ఛైర్‌పర్సన్ పోలీసులు వాహనం ఎక్కించి అక్కడి నుండీ పంపేశారు.

కారకులను కఠినంగా శిక్షించాలి
తెలుగు మహిళా డిమాండ్

భవ్యశ్రీ అనుమానాస్ప మతికి కారకులైన వారిని సిబిఐకి అప్పగించాలని తెలుగు మహిళా నేతలు డిమాండ్ చేశారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రధాన కార్యదర్శి యాళ్ళ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన వారిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. చిత్తూరు టౌన్ అధ్యక్షురాలు కటారి హేమలత, పార్లమెంట్ తెలుగు మహిళా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, చిత్తూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

'భవ్య శ్రీ'కి న్యాయం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

పెనుమూరు మండలంలో వేణుగోపాల పురంలో భవిశ్రీ హత్య జరిగి 15రోజులు అవుతున్న ఇప్పటివరకు విచారణ చేసి నిందితులను అరెస్టు చేయకపోవడం దుర్మార్గమని వెంటనే అరెస్టు చేయాలని శనివారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. భవ్యశ్రీ విద్యార్థిని హత్య వెనుక ఉన్న వారిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. విచారణ చేయడానికి ఇన్ని రోజులు పడుతుందా అని ప్రశ్నించారు. హత్యపై రకరకాల కథనాలు అల్లుతున్నారని దీనిపై రోజురోజుకీ పోలీస్ అధికారులపై అనుమానాలు పెరుగుతున్నాయని ఈ అనుమానాలను నివత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన డిమాండ్ చేశారు. అతిదారుణంగా హత్య చేసిన వారిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎవ్వరికీ ఎలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, జిల్లా అధికారులదే. జిల్లాలో ఉన్న మంత్రులు ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా హత్యపై సమగ్ర విచారణ చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షేమానికి పెద్దపీట

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

లబ్దిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని సచివాలయపరిధిలోని గోపిశెట్టిపల్లి, ఈదువారిపల్లి, ఈదువారిపల్లి దళితవాడ, ఈదువారిపల్లి ఏఎడబ్ల్యూ, గోపిశెట్టిపల్లి గ్రామం, గోపిశెట్టిపల్లి, పెద్ద దళితవాడ, చిన్న దళితవాడ గ్రామాల్లో ఎంపీపీ లత, ఎంపీటీసీ మురగయ్య ఆధ్వర్యంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హౌస్‌హోల్డర్లు మార్పులు చేర్పులు చేసుకోవడానికి గొప్ప అవకాశాన్ని కల్పించడం వల్ల అనేక కుటుంబాలు రేషన్ కార్డులు పొందాయని గుర్తు చేశారు. ఇదే విధంగా సచివాలయ పరిధిలో పక్కాగహాల మంజూరుకు అర్హులను గుర్తించి ఎంతమంది ఉన్నా వారికి త్వరగా పక్కాగహ నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని తహశీల్దార్ రవికుమార్‌ను ఆదేశించారు. అలాగే ప్రతి గ్రామంలోనూ విద్యుత్ తీగలు ఇళ్లపై ఉన్నాయని ఫిర్యాదు చేస్తున్నారని అలాంటి సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ ఏడీఈ నాగరాజును మంత్రి ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి నిధులు లేకుండా ఆగిన వారిని గుర్తించి వెంటనే డ్వాక్రా గ్రూపుల ద్వారా వారికి అవసరమైన నగదును రుణరూపేణ అందించాలని వెలుగు ఏపీఎం విజయకుమార్‌ను ఆదేశించారు. అలాగే కొన్ని గ్రామాల్లో డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దష్టికి వచ్చిందని ఆయా గ్రామాలను గుర్తించి వెంటనే డ్రైనేజీలు, సీసీ రోడ్డు ఏర్పాటు చేసి ఎక్కడ సమస్యలు లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ తుడా ప్లానింగ్ విశ్రాంతి అధికారి కష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయాదవు, మాజీ సర్పంచ్ అంకయ్య పాల్గొన్నారు.

నగర సమస్యలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: స్మార్ట్‌సిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలో నగర అభివద్ధిపై అవగాహన సదస్సు జరిగింది. ఇందులో భాగంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఇప్పటికే సొసైటీలో ఉన్న అనేక అసోసియేషన్లతో పాటు, బయట ఉన్న అసోసియేషన్లను కలుపుకొని ఒక జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటు చేసి నగర ప్రధాన సమస్యలపై పోరాటం చేయాలని తీర్మానించారు. తమిళనాడు, అటు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో సింహద్వారంలో ఉన్న చిత్తూరు నగరం నూరు సంవత్సరాల చరిత్ర కలదని, తమిళులు, తెలుగువారు కలగలిపి జీవిస్తున్న అతి పురాతన చరిత్ర కలిగిన ఈ నగరమని అన్నారు. అయిన్నటికీ అభివద్ధికి ఆమడ దూరంలో ఉందని అనేక సంవత్సరాలుగా పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి గురై, బలై ఈ నగరం అల్లాడుతోందన్నారు. కావున జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి సమస్యలపై సమరభేరి మోగించాలనుకున్నామని తెలిపారు. తమ వినతిని కలెక్టర్, ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు తాండవ మూర్తి, కార్యదర్శి శివకుమార్, సత్య మహిళా జాతీయ కార్యదర్శి శోభారాణి, జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మురళి, సభ్యులు అజ్మతుల్లా, కేశవరెడ్డి, కుమరేషన్, శ్రీదేవి పాల్గొన్నారు.

సమస్యలపై చర్చిస్తున్న స్మార్ట్‌సిటి డెవలప్మెంట్ ప్రతినిధులు

జిల్లా వర్క్‌షాప్‌లో హైకోర్టు న్యాయమూర్తి

న్యాయవాదుల వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న జస్టిస్ రవినాథ్‌తిల్హారి

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి ఒకరోజు చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం చిత్తూరు పట్టణం ఆర్అండ్‌బి అతిథి గహం చేరుకున్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్, జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణకుమార్, జడ్పీ సీఈఓ ఎం.ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం జడ్పీ మీటింగ్ హాల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమరావ్, దిన్ స్కూల్ ఆఫ్‌లా, సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డీమ్డ్ యూనివర్సిటీ చెన్నైకి చెందిన డాక్టర్ దిల్ షాద్ షేక్, అనంత లా కళాశాల తిరుపతికి చెందిన ప్రొఫెసర్ నాగార్జున రెడ్డిలతో కలిసి జిల్లాస్థాయి జ్యూడిషియల్ ఆఫీసర్స్‌కు ఒకరోజు నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ అంశాలకు సంబంధించి చర్చ నిర్వహించగా పలువురు న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సీనియర్ మరియు జూనియర్ జిల్లా జడ్జీలు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో..

ఐరాల: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి శనివారం కుటుంబ సమేతంగా శ్రీకాణిపాక వరిసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ కష్ణారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట చిత్తూరు ఆర్డీవో రేణుక, సూపరింటెండెంట్ కోదండపాణి, ఐరాల సిఐ రవిశంకర్ రెడ్డి, కాణిపాకం ఎస్సై ఉన్నారు.

హైకోర్టు జడ్జిని కలసిన ఎస్పీ, కలెక్టర్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ రవినాథతిల్హారి జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆర్అండ్‌బి అతిధి గృహంలో మర్యాదపుర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛాని అందించారు.

పరిశుభ్రత కోసం శ్రమదానం : కమిషనర్

సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కోసం శ్రమదానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని ఆదివారం దేశవ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరపాలక పరిధిలో అన్ని వార్డుల్లో 'పరిశుభ్రత కోసం శ్రమదానం' కార్యక్రమాలు నిర్వహణపై కమిషనర్ అరుణ నగరపాలక ప్రజారాజ్య విభాగం అధికారులు, వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రతివార్డు పరిధిలోనూ స్థానిక ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఎంపిక చేసుకున్న ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి గంట పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమాల నిర్వహణపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యసేవలు

ప్రత్యేక అధికారి వీరపాండ్యన్

ప్రజాశక్తి - చిత్తూరుడెస్క్: ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యసేవలు అందివ్వాలని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ పేర్కొన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని టెలిఫోన్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగరమేయర్ అముదలతో కలసి ప్రారంభించారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రమ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరి ఆరోగ్యానికి రక్షణగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి, ప్రతి గడపకు ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్యసేవలు అందించడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, జిల్లాలో 478 క్యాంపులలో ప్రత్యేక వైద్యులను ఏర్పాట్లుచేశామని,11 రకాల వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వైద్యులు వారి సేవలను వ్యాధిగ్రస్తులకు అందించాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరికీ ఉచితంగా వైద్యసేవలు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారనన్నారు. చిత్తూరు మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక గొప్ప ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సంబంధించిన అధికారులు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహకరించాలని అన్నారు. ప్రత్యేక వైద్యులు డాక్టర్ జనార్ధన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా 32 జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి నుండి నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ మొత్తం 478 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. కమిషనర్ అరుణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఏడు అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమైన చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పలువురికీ కంటి అద్దాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ రవిరాజు, జెడ్పి మహిళా స్థాయి సంఘ ఛైర్‌పర్సన్ భారతి, సహాయ కమిషనర్ గోవర్ధన్, వైద్యఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న జెడ్పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డి

మెడికల్ క్యాంపును పరిశీలించిన జెడ్పి సీఈవో

నగర పాలక సంస్థ పరిధిలోని టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో జరుగుతున్న జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి, డిఎం అండ్‌హెచ్ఓ ప్రభావతి, డాక్టర్ రవి రాజు పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు.

పేదవాని ఆరోగ్యానికి రక్ష... ప్రభుత్వ ఆకాంక్ష: మంత్రి ఆర్కేరోజా

నగరి: పేదవాని ఆరోగ్యానికి రక్ష... ప్రభుత్వ ఆకాంక్ష అని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పట్టణ పరిధిలోని పది వార్డుల్లో 15 రోజుల పాటు ఆరోగ్య సర్వేలో బీపీ, షుగర్, టెంపరేచర్, పల్స్, ఫీవర్ నిర్వహించి 9750 మందికి స్లిప్పులు అందించగా జగనన్న ఆరోగ్య రక్ష శిబిరంలో వారికి ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్యచికిత్స అందించి మందులు పంపిణీ చేసే ప్రక్రియను ఆమె పరిశీలించారు. నియోజకవర్గ పరిశీలకులు మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, గైనకాలజిస్టు ఆర్‌వి మంజుల, పీడియాట్రీషియన్ లోకేష్, శేఖర్ ఆర్థో మానస, వైద్యులు సాయిచరణ్, ఎయిళరసన్, అరవింద్ పాల్గొన్నారు.

సోమల: శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సదుం సచివాలయం1లో వైద్యశిబిరాన్ని నిర్వహించి 290 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు మాత్రలను అందజేసినట్లు సదుం ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. చెరుకువారిపల్లి వైద్యాధికారిని డాక్టర్ గిరీష ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ హర్షవర్ధన్, వైద్యులు సుజాత, పటాన్ మసూర్ అలీఖాన్, అన్నపూర్ణ, చరణ్ జడ్పిటిసి సోమశేఖరరెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రజలందరికీ రక్ష: జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వికోట: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు రక్షణ కల్పిస్తుందని చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పాముగానిపల్లిలో శనివారం లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 నుండి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో 14 రకాల వైద్యపరీక్షలు 172 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ శిబిరాల్లో అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉంటారని, అవసరమైన రోగులకు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ వైద్యశాలలకు రెఫర్ చేసే సౌకర్యం ఉందన్నారు. ఎంపీపీ యువరాజ్, రాష్ట్రరోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, స్థానిక సర్పంచ్ సుబ్బారెడ్డి, డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

వికోటలో..

యాదమరి: శనివారం మండలంలోని జంగాలపల్లి సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్టేట్ జాయింట్ డైరెక్టర్ చిత్తూరు జిల్లా అబ్జర్వర్ జనార్ధన్ తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు తీరుతెన్నులను ఆయన వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, వైద్యాధికారి అనిల్ కుమార్ నాయక్, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ హెచ్ఓలు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: జగనన్న కార్యక్రమంతో అందరికీ ఆరోగ్య రక్షణ కల్పించబడుతుందని ఎంపీపీ అనిత జెడ్పిటిసి లక్ష్మీ ప్రియ ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. మండలంలోని బాలగంగనపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ జి.వెంకటప్రసాద్, సర్పంచ్ శేఖర్, వింజం సర్పంచ్ రామక్క గోవిందయ్య, తహశీల్దార్ ఇన్బనాథన్, ఈవోపీఆర్డి శివయ్య, వైద్యాధికారులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ దుర్గాదేవి, డాక్టర్ షర్మిల, డాక్టర్ దివ్య, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరం : ప్రతి పేదవారికి ఉచితంగా వైద్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్య లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సిడిక్రండిగా గ్రామంలో వివిధ రకాల స్పెషలిస్టుల ద్వారా క్యాంప్ నిర్వహించారని ఈ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచులు మంగమ్మ, గోవిందస్వామి, వైద్య అధికారులు డాక్టర్ గోపీనాథ్, హేమశ్రీ, శతి భాగ్యం, శివరామకష్ణ, ఎంఈఓ విజయకుమార్, హరికష్ణ ఆకుల గోపి, రాజారెడ్డి పాల్గొన్నారు.

నగరిలో..

పెద్దపంజాణి: జగనన్న సురక్ష పథకం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడుతుందని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. శనివారం మండలంలోని రాజు పల్లి సచివాలయ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నర్మదా నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఎంపీటీసీ కష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మణి, వైద్యఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరిలో..

పాలసముద్రం: మండలంలోని వనదుర్గాపురం పంచాయతీలో ఎగువ వనదుర్గాపురం ఎంపియుపి పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు మెడికల్ ఆఫీసర్ మోహన్ కష్ణ, ఎంపీడీవో ప్రేమరాజ్ కుమార్, తహశీల్దార్ బాబు, ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పిటిసి అన్నుగలన్, వైస్ ఎంపీపీ శేఖర్ మందడి, మెడికల్ ఆఫీసర్లు వాసంతి,కమిటీ హెల్త్‌ఆఫీసర్ జ్ఞానశేఖర్, సర్పంచ్ నరసింహారాజు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలం నల్లవెంగనపల్లి పంచాయతీలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య శిబిరానికి 546మంది వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

'సిపిఎస్' రద్దు చేయాలి..

కలెక్టరేట్ ఎదుట ఎపిటిఎఫ్ ధర్నా

డిఆర్ఒకు వినతి చేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునురుద్ధించండి అంటూ ఎపిటిఎఫ్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు శనివారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గోపినాథ్ ఆధ్వర్యంలో జరిగింది. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పై ప్రభుత్వ నిర్లక్ష్యధోరణిని ఎండగట్టాలని, నాడు- నేడు పనులు, వివిధ యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులు సతమతమౌతుంటే జీవో 117 ద్వారా ప్రాథమిక పాఠశాలల్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. సిపిఎస్‌ను రద్దు చేస్తారని మాట తప్పారని ధ్వజమెత్తారు. ప్రధాన కార్యదర్శి ముక్తార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అసోసియేట్ అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ ఒపిఎస్‌ను పునురుద్ధిచే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఇకనైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కొరకు చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి శివశంకర్, సుదర్శన్ ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, మధు, అఫ్జల్, వాసు, బాలుసార్, వేణు, లక్ష్మీపతి, మహబూబ్ బాష పాల్గొన్నారు.

చర్చి స్థలం కబ్జా

కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నంటూ ఆందోళన చేస్తున్న పాస్టర్లు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: స్థానిక ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ కాలనీలో 2020 నుంచీ తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని అధికారపార్టీకి చెందిన అక్రమార్కులు కబ్జా చేయడంతో స్థానికులు చర్చి ఫాదర్లు కబ్జాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతనిధులు, రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా చర్చి పాస్టర్ యూనియన్ కోఆర్డినేటర్ ప్రసాద్ కోరారు. మసీదు, హిందూ దేవాలం లాగానే క్రిస్టియన్స్ కోసం కేటాయించిన చర్చి స్థలాన్ని కబ్జా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో నెలకు, వారానికి ఒకసారి ప్రార్థన చేసుకోవడం జరిగిందని, గడిచిన వారంలో ఆ ప్రాంతానికి చెందిన తిమ్మసానపల్లి రమేష్ రెడ్డి, పట్టాభిరెడ్డి కలిసి భూకబ్జా చేసి చర్చికి దారి లేకుండా అక్రమంగా ఇండ్లు కట్టుకుంటున్నారని తెలిపారు. తాము అడిగితే వారికి పట్టా ఉందని, ప్రభుత్వ తమదేనని, మీరు ఏమైనా చేసుకోండి ఎవరు మమ్మల్ని ఏమి చేయలేరంటూ బెదిరించడం జరిగిందని తెలిపారు. కావున ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా చర్చి పాస్టర్ యూనియన్ కోఆర్డినేటర్ ఏఎస్.బాలు, పాస్టర్ జాన్‌బాబు, పాస్టర్ బాబు, పాస్టర్ జేమ్స్, పాస్టర్ దావీదు రాజ్, పాస్టర్ మణి పాల్గొన్నారు.

నాడు- నేడు పనులు పూర్తిచేయండి

ప్రత్యేక అధికారి అజయ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- సోమల: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అభివద్ధి కార్యక్రమాలలో భాగంగా జరుగుతున్న నాడు- నేడు ఫేస్ -2 పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నియోజకవర్గ స్థాయి నాడు- నేడు ప్రత్యేక అధికారి అజయ్ కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులను కోరారు. శనివారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఫేస్-2 నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల అభివద్ధే లక్ష్యంగా నాడు- నేడు కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలలో నూతన భవనాలు నిర్మాణం, మరమ్మతులు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడత మండలంలో పలు పాఠశాలలో అభివద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నామని, ప్రస్తుతం ఫేస్ టు నాడు- నేడు మంజూరైన పాఠశాలల్లో టాయిలెట్స్, ఇతర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ- 2 శివ రత్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ కుమార్ రెడ్డి

అదుపులోకి వస్తున్న జ్వరాలు

ప్రజాశక్తి- సోమల: మండలం పేటూరు పంచాయతీ బోనమంద గ్రామంలో ఇటీవల జ్వరాలు ప్రబలడం గ్రామంలో దాదాపు 50మంది అనారోగ్యంతో మంచాన పడిన విషయం తెలుసుకున్న జిల్లాస్థాయి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వచ్చి సందర్శించి గ్రామస్తులకు పలు సూచనలు క్రిందిస్థాయి సిబ్బందికి పలు రకాల ఆదేశాలు అందజేసిన సంగతి తెలిసిందే. డిఎం అండ్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు పెద్దఉప్పరపల్లి ఆరోగ్య సిబ్బంది ఆశాకార్యకర్తలు వైద్యాధికారులు బోనమంద, పేటూరు గ్రామాలలో వైద్యశిబిరాలను కొనసాగిస్తూ వస్తున్నారు. వైద్యాధికారిని సోనియా మాట్లాడుతూ బోనమంద గ్రామంలో జ్వరాలు అదుపులోకి వచ్చాయని వైద్యసిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తూ అవసరమైన వారికి మందులు మాత్రలను అందజేయడం జరుగుతోందని తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని పూర్తిగా జ్వరాలు తగ్గేవరకు వైద్య శిబిరాలను కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

జిల్లా పంచాయతీ అధికారులు బోనమంద గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామంలోని నీళ్ల ట్యాంకును పరిశుభ్రం చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందజేయాలని క్రిందిస్థాయి మండల సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి లలిత కుమారి, మసూద బేగం ఇరువురు పారిశుధ్య కార్మికులతో గ్రామంలో చెత్తాచెదారని తొలగించడం

కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు

మురుగునీటి కాలువలను పరిశుభ్రం చేయించారు. గతంలో తాగునీటి బోరు నుంచి నేరుగా ట్యాంకుకు వెళ్లి అక్కడి నుండి గ్రామంలోని భూగర్భ పైపుల ద్వారా ప్రజల ఇంటి కొళాయిల ద్వారా ట్యాంక్ నీరు అందించేవారు. అయితే ప్రజల కోరిక మేరకు బోరు నుంచి నేరుగా కుళాయిలకు తాగునీరు అందించే విధంగా డైరెక్ట్ పంపింగ్ కనెక్షన్ ఇచ్చి తాగునీరు అందజేస్తున్నామని వారు తెలిపారు. అయితే ఇంకా కొద్ది రోజులు ట్యాంకర్ల ద్వారానే నీటిని సరఫరా చేసి గ్రామంలో జ్వరాలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత డైరెక్ట్ పంపిన ద్వారా నీటిని సరఫరా చేస్తామని వారు తెలిపారు. ట్యాంకర్ ద్వారా పంచాయతీ వారు అందించే త్రాగు నీటిని కాచి చల్లార్చి తాగాలని, డైరెక్ట్ పంపిన ద్వారా ఇండ్లకు వచ్చే నీటిని ఇంటి అవసరాలకు వాడుకోవాలని కార్యదర్శులు తెలిపారు.

రాష్ట్రానికి పట్టిన శని జగన్...

ఈ ప్రభుత్వం ఇదే రకంగా కొనసాగితే ధన, మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ కరువు

మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: రానున్న ఎన్నికల్లో వైసిపికి 175 కాదు... 17 సీట్లు కూడా రావని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి జ్యోష్యం పలికారు. పలమనేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'వై ఏపీ నీడ్స్ జగన్ అనే అంటున్నారని.. మొత్తం ఉన్న ఫ్యాక్టరీలను తరిమేసేందుకా.... అసలు ఈ రాష్ట్రానికి రాజధాని లేని దానికా.... ఉద్యోగస్తులను మోసం చేసినందుకా... మద్యనిషేధం చేసినందుకా... యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా... ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టినందుకా... నోరు తెరిచే వాళ్ళనిలోపల వేసేందుకా వైవై జగన్ నీడ్స్ ఆంధ్ర ప్రదేశ్....అని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రానికి పట్టిన శని జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని అతి ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీనియర్ రాజకీయవేత్త బాబుని ఏవిధంగా సంబంధం లేని కేసుల్లో వెళ్తున్నారనేది రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని కోరారు. వీకోటలో ఉన్న వారిపై పుంగనూరులో కేసు పెట్టడం అనేది ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం అన్ని వైసిపి నేతల కనుసన్నల్లోనే సాగుతున్నాయని, ఇదే ప్రభుత్వం ఇదే నాయకుల అధికారంలో ఉంటే ఇంతకంటే దారుణమైన పనులు ఎందుకు చేయరుని అన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా చంద్రబాబు నాయుడు బయట కొస్తారని, కచ్చితంగా ఇటువంటి రాక్షస పాలనకు జగన్మోహన్ రెడ్డి సైకో ఆలోచనలకు బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఇదే ప్రభుత్వం ఇదే రకంగా కొనసాగితే ప్రజల ధన, మాన, ప్రాణా, ఆస్తులకు రక్షణ ఉండదని, ప్రతిఒక్కరూ ఆలోచించాలని కోరారు.

అభివృద్ధికే ప్రాధాన్యత

అవకతవకలకు ఎలాంటి చోటు లేదు

మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం

ప్రజాశక్తి- నగరి : అభివృద్ధే ప్రాతిపదికగా మున్సిపల్ కార్యవర్గం ముందుకు వెళుతోందని మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. శనివారం నగరి మున్సిపల్ కార్యాలయంలో ఆయన సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి సమావేశపు అజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అజెండాలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు. ఈసందర్భంగా కౌన్సిలర్లు తమ వార్డుల్లో చేపట్టవలసిన కొన్ని అభివద్ధి పనులకు చైర్మన్ దష్టికి తెచ్చారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మంత్రి ఆర్కేరోజా సహకారంతో మున్సిపల్‌పరిధిలో అన్ని వార్డుల్లోను ప్రాధాన్యతానుసారం ప్రజావసరాలకు తగిన విధంగా అభివద్ధి పనులు చేస్తూ వెళుతున్నామన్నారు. గడపగడపకు నిధుల ద్వారా వార్డుకు 20 లక్షల చొప్పున అభివద్ధికి వెచ్చించడం జరుగుతోందన్నారు. మున్సిపల్ పరిధిలో 16 ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించనున్నామని వీటికి సంబంధిత ఎస్టిమేట్లు పూర్తయిందన్నారు. బస్టాండు ప్రాంగణంలో మున్సిపల్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం

కాంప్లెక్స్ నిర్మించనున్నామని 31 షాపులకు వేలంపాట కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఇలా అభివద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిల్ ఆమోదించిన అంశాలు

- మున్సిపల్ పరిధిలోని 16 ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం
- 31 షాపులతో కూడిన మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం
- భీమానగర్‌లో శ్మశానం పోవు దారిలో గుంతలు పూడ్చి బాగుచేయటం
- తాగునీటి సరఫరా బోర్లు మరమ్మతులు

సామాజిక సేవాదృక్పథం ఎన్‌సిసితో సాధ్యం

ప్రజాశక్తి- కార్వేటినగరం: నేషనల్ క్యాడెట్ కారప్స్ (ఎన్‌సీసీ)లో శిక్షణ పొందిన విద్యార్థులకు సామాజిక సేవాదక్పథం అలవడుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. ఎన్‌సిసిలో ప్రవేశం పొందిన 67మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్‌సిసిలో శిక్షణపొందడం ద్వారా సామాజిక సేవ, జాతీయభావం నాయకత్వ లక్షణాలు అలవడుతాయని చెప్పారు. శారీరక ధడత్వం, ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయని తద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. ఎన్సీసీ క్యాడెట్స్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, పోలీసుశాఖల్లో అధిక ప్రాధాన్యత

ఉంటుందని వివరించారు. విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్సీసీ అధికారి డాక్టర్.బాబు, సుబేదార్ ప్రసాద్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం, కార్తీక్, జోగి ప్రసాద్, విశ్వనాధ రెడ్డి పాల్గొన్నారు.

2న గ్రీవెన్స్‌డే రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: ఈనెల 2వ తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా సచివాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డేని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయాన్ని అర్జీదారులు గమనించి వ్యయ ప్రయాసలకు ఓర్చి దూరప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

2న మండల సర్వసభ సమావేశం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఈనెల 2వ తేదీ సోమవారం ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించబడునని ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాయతీల్లో అభివద్ధి పనులు, సమస్యలు సర్పంచుల ద్వారా తెలుసుకునేందుకు ఈ సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు 21 పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

క్రైం న్యూస్

రెడ్డికుంటలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- చౌడేపల్లి : రెడ్డికుంట చెరువులో పడి ఓవద్ధుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా రామసముద్రం చెందిన రాజన్న (75) మండలంలోని పంచాయతీ కేంద్రం చెట్టిపేటలోని తన కుమార్తె రాజేశ్వరి ఇంటికి వారం రోజుల క్రితం వచ్చాడు. అయితే గత మూడు రోజులుగా అతను కనిపించకుండా పోయాడు. ఆ వృద్ధుడికి మతిస్థిమితం సరిగా లేనందున ఎక్కడికి వెళ్లాడని కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. ఈ క్రమంలో రాజన్న చారాలకు సమీపంలోని రెడ్డికుంట కొత్తూరు బావిలో శివమై తేలాడన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ బావి వద్దకు వెళ్లి మతదేహాన్ని గుర్తించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన కేసు నమోదు చేశారు.

సారా విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి- నగరి: మండలంలోని సత్రవాడ దళితవాడలో సారా విక్రయిస్తున్న ఎస్.జయమ్మ (62) అనే మహిళను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వర్ధనాదేవి అరెస్ట్ చేశారు. శనివారం నిర్వహించిన తనిఖీలో సారా విక్రయిస్తున్న జయమ్మను అరెస్టుచేసి ఆమె వద్ద నుంచి 5 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ భానుప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి, బాలముని, విజయకుమార్, పీసీలు హిదయతుల్లా, కార్తిక్, భరత్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...!

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయితీ, బగలనత్తం గ్రామంలో గుండెపోటుతో చనిపోయిన వెంకట్రామణ నిరుపేద కావటంతో ఆతని దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం చేయటం జరిగిందని స్థానిక సర్పంచ్ రాజగోపాల్ తెలిపారు. వార్డు మెంబర్ శ్రీనివాసులు రెడ్డి, సంపంగి రెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి వెంకటరమణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండల కేంద్రమైన రామకుప్పంలో టీడిపి సీనియర్ కార్యకర్త శ్రీనివాసులు శెట్టి మృతి చెందటంతో టీడిపి నేతలు కార్యకర్తలు ఆయన మతదేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియలకు రూ. 10వేలు ఆర్థికసాయం అందించారు. పార్టీ మండల కన్వనర్ ఆనంద్‌రెడ్డి, టివి రవి, విజయ్ కుమార్‌రెడ్డి, రామకష్టప్పా, సుబ్రి, బాలు, అవినాష్, ఆదిల్, సుబ్రమణ్యం, మంజునాథ్ తదితులున్నారు.

గడప వద్దకే పాలన : మంత్రి

ప్రజాశక్తి- నగరి

ప్రస్తుతం ప్రభుత్వంలో పాలన గడపవద్దకే వచ్చిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే. రోజా అన్నారు. మున్సిపల్ పరిధి కేవీపీఆర్ పేటలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. స్థానికులు గజమాలలు, దుస్సాలువలతో హారతులు పట్టి ఆమెను ఆహ్వానించారు. మండలస్థాయి అధికారులతో కలసి ప్రతి గడపకు పర్యటించిన ఆమె నాలుగేళ్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని నివాశితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో పాలన గడపవద్దకే వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలోని మరమగ్గ కార్మికుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాన్నారు. ప్రతి గడపలో లభించే ఆదరణే అందుకు నిదర్శనమన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఈఓఆర్డి

రికార్డులు పరిశీలిస్తున్న ఈఓఆర్‌డి

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలోని సచివాలయాన్ని ఈఓఆర్డి లక్ష్మీదేవి శనివారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ప్రజలకు తాగునీరు అందేలా చూడాలని సూచించారు. అలాగే ప్రజల నుండి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేసి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభలను నిర్వహించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్ పాల్గొన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల శివాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణం కోసం పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సోమలకు చెందిన తమ్మిశెట్టి సోమశేఖర్, రమాదేవి దంపతుల కుమారుడు హరిప్రసాద్ జ్ఞాపకార్థం కళ్యాణ మండపంలో టైల్స్ పరిచేందుకు రూ. 2 లక్షలను విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అదేవిధంగా సోమలకు చెందిన బెక్కం చంద్రశేఖర్ రాజేశ్వరి దంపతులు 10,016 రూపాయలు కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళంగా అందజేసినట్లు ఆలయ ధర్మకర్త బివి సోమశేఖర్ తెలిపారు. ఆలయ భక్తులు, ప్రజల సౌకర్యార్థం కళ్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఎందరో దాతలు విరాళాలు అందజేస్తున్నారని ఇంకా భక్తులు ముందుకు వచ్చి కళ్యాణ మండపం అభివద్ధి పనులకు తమ వంతు సహకారం అందజేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర రెవెన్యూ ఉపాధ్యక్షులుగా అమర్నాథ్

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: విజయవాడలో శనివారం జరిగిన రెవెన్యూశాఖ రాష్ట్ర ఎన్నికలలో చిత్తూరు జిల్లా రొంపిచర్ల తహశీల్దార్ కే.అమర్నాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. వీరికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సెక్రెటరీ హుస్సేన్, కలెక్టరేట్ రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ పార్ధ సారథి, హేమాద్రి రాజు, చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం డివిజన్ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలలో జెడ్పీ సీఈవో తనిఖీలు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: చిత్తూరు రూరల్ మండలంలోని అప్పయ్యగారిపల్లి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను శనివారం జడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టిక, పలు రికార్డులు పరిశీలించారు. 10వ తరగతి గదిలోని విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన ఏవిధంగా జరుగుతుంది, టీచర్లు అర్థమయ్యే విధంగా పాఠాలు చెబుతున్నారా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పలు సబ్జెక్టులకు సంబంధించి, ప్రశ్నలు అడిగి, సమాధానాలు రాబట్టాలరు. అనంతరం టీచర్లతో మాట్లాడి విద్యార్థులకు మరింత మెరుగైన భోధన అందించాలని సూచించారు.

అక్రమ కేసులకు మూల్యం తప్పదు

ప్రజాశక్తి- వికోట: టిడిపి నేతలు కార్యకర్తలపై పాలక వైసిపి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై అంతిమంగా ప్రజలే న్యాయ నిర్ణేతలవుతారని, అధికార వైసిపి అక్రమకేసులకు తెలుగుదేశం పార్టీశ్రేణులు భయపడేది లేదని మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్ అన్నారు. ఇటీవల అంగళ్లు, పుంగనూరు ఘటనలో అక్రమ కేసుల నమోదుపై బయటకు వచ్చిన మాజీమంత్రి పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జ్ అమర్నాథరెడ్డిని కలిసేందుకు వికోట నుంచి తెలుగుదేశం పార్టీశ్రేణులు ప్రత్యేక వాహనాల్లో శనివారం పలమనేరుకు ర్యాలీగా వెళ్లారు. చంద్రబాబుతోనే తామంటూ రాష్ట్రంతో పాటు ప్రపంచ నలుమూలల నుంచి వస్తున్న స్పందన చూసి అధికారపక్షం జడుసుకుంటుందోన్నారు. త్వరలోనే తమ అధినేత కడిగిన ముఖ్యంలా మచ్చలేని నాయకుడిగా తిరిగి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఈశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు, మాజీ వైస్ఎంపీపీ గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డెస్క్: జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా కక్షసాధింపు ధోరణితో అవినీతి పేరుతో ఎలాంటి రుజువులు చూపకుండా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడ్ని జైలుకు పంపారని రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా నిలవాల్సిన అవసరముందని జీజేఎం ఫాండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్ అన్నారు. టిడిపి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని తన నివాసం వద్ద చంద్రబాబు అరెస్టును నిరశిస్తూ విజిల్స్, డోల్స్, గరిటెలు, గంటలతో మోత మోగించిన నిరసన వ్యక్తం చేశారు.

గంగాధర నెల్లూరులో..

చంద్రబాబు నాయుడు అరెస్టును నిరశిస్తూ తెలుగుదేశం శ్రేణులు శనివారం చిత్తూరు నగర ప్రధాన వీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. గాంధీ విగ్రహ వరక సాగిన ర్యాలీకి మాజీ ఎంఎల్‌సి దొరబాబు నాయకత్వం వహించారు.

గంగాధర నెల్లూరు: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం రాత్రి గంగాధర నెల్లూరులో మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలో ఐదు నిమిషాల పాటు విజిల్స్ ఊపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జిల్లా పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి కష్ణ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం పాల్గొన్నారు.

పలమనేరులో..

రామకుప్పం: చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని, ఆయన వెంటనే జైలు నుండి విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు టి.మునుస్వామి, రైతువిభాగ కార్యదర్శి సి.నాగభూషణ, పార్టీ అధ్యక్షులు ఎర్రప్ప, పార్టీ సెక్రెటరీ శంకర్, కుప్పం నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనుమంతు ప్రత్యేక పూజలు చేశారు.

వెదురుకుప్పం: మండలంలో నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం మండలంలోని

చిత్తూరులో బైక్ ర్యాలీ

దేవళంపేటలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గురుశాల కిషన్‌చంద్ ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులతో కలిసి విజిల్ చేతబట్టి రాత్రి 7గంటలకు ఒకేసారి ఊదుతూ నిరసన తెలిపారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయితీ పరిధిలోని ఆవలకొండ గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కరపత్రాలను ఇంటింటికీ వెళ్ళి పంచిపెట్టారు. జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కష్ణమ నాయుడు, నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్‌అలీ, బూత్ కన్వీనర్ శంకర్, దాసరపల్లి శంకర్, ముర్తుజ, అబ్బాస్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: శనివారం టిడిపి రిలే నిరాహార దీక్ష కార్యక్రమం మాజీ సింగల్ విండో చైర్మన్ నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. వారు మాట్లాడుతూ తప్పు చేసిన వారు బయట ప్రశాంత వాతావరణంలో తిరుగుతున్నారని ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చేసిన వారు జైల్లో నాలుగు గోడల మధ్య మగుతున్నారని మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు అన్నారు. రాబోవు ఎన్నికల్లో దీన్ని ప్రతిఫలం అనుభవించక తప్పదని హెచ్చరించారు. మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన గౌడ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు పాల్గొన్నారు.

గంగవరం: నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, పరిశ్రమలశాఖ మంత్రి అమర్నాథ్‌రెడ్డి శనివారం పలమనేరులోని తన స్వగహం చేరుకోగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అమర్నాథ్‌రెడ్డిని కలుసుకుని పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సోమశేఖర్ గౌడ్, మురళి, సుబ్రహ్మణ్యం రెడ్డి, గిరిధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE : MADANAPALLE

O.S. No. 12 / 2019

M.Pushpa. ...Plaintiff

Vs

G.Saila kumari and others. ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT NO.2

To,
G.Hari Prasad, S/o Late, G.Raghupathi Naidu, R/at 30-306, Upstairs, Kadiri Mangil, Vijayalakshmi Colony, Santhapet, Chittoor Town & District.

Sir,
The above matter stands posted for your appearance on 18-10-2023, hence you can appear on the above said date before the above said Court at about 10.30. AM either in person or through your counsel and file your objections, if any failing which the matter will be decide against you as exparte.

//By Order of the Court//

C.SANJAY KUMAR,
B.Com., B.L.,
Advocate for Plaintiff,
Madanapalle.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రహదారులు మరియు భవనముల శాఖ

'e' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు నిట్ నెంబర్.84 నుండి 96/ఇఇ(ర.భ) చిత్తూరు / టి.ఓ / 2023-24, తేది.30.09.2023

చిత్తూరు (ర.భ) డివిజన్ పరిధి లోని 13 పనులకు గాను సుమారు రూ.102.25 లక్షల అంచనాతో 2023 సంవత్సరమునకు గాను 'e'ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదార్లు తమ టెండర్లను 03.10.2023 మ॥ 3.00 గంటల నుండి 09.10.2023 గం॥ 3.30 ని ॥ వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరములకు, ఈ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. మార్పులు, చేర్పులు మరియు రద్దు చేయు అధికారము కార్యనిర్వాహక ఇంజనీరు వారికి కలదు.

కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, చిత్తూరు